# అభివృద్ధికి.. మట్టిని నమ్ముకొని..

- చిన్నగ్రామానికి ఆర్థిక వనరులు లేని కారణంగా..
- ట్రిప్పుల చొప్పున చెరువు మట్టిని అమ్ముకొని..
- ఆ డబ్బులను అభివృద్ధి పనులకు వెచ్చిస్తూ..
- మైసిరెడ్డిపల్లి గ్రామస్తుల ఏకగ్రీవ తీర్మానం


మట్టి తవ్విన మైసిరెడ్డిపల్లి చెరువు

**మేడ్చల్:** మండలంలో అదో చిన్నగ్రామం.. పెద్దగా ఆర్థిక వనరులు లేని గ్రామం.. మండల శివారులో ఉన్న మైసిరెడ్డిపల్లి మూడేళ్ల క్రితం నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడింది. పంచాయతీ ఏర్పడ్డా పాలకవర్గాన్ని ఎన్నుకున్నా గ్రామాభివృద్ధికి సరిపడా నిధులు లేని కారణంగా అభివృద్ధిలో ఆశించినంత వేగం అక్కడ కనిపించడం లేదు.

**అభివృద్ధి పనులకు.. మట్టి విక్రయం..**

గ్రామంలో ఆర్థిక వనరులు సమకూర్చుకోవడానికి గ్రామ పెద్దలు, పాలకులు ఆలోచన చేసి కొద్ది మేరకు వనరులు సమకూర్చారు. శివారు ప్రాంతాల్లో మట్టికి గిరాకీ ఎక్కువగా ఉండటంతో చెరువులోని మట్టిని విక్రయించి, దాని ద్వారా వచ్చే డబ్బులను గ్రామాభివృద్ధికి ఖర్చు చేయాలని అనుకున్నారు. గ్రామంలో ఉన్న చెరువులో పెద్దగా నీరు లేకపోవడంతో చెరువులోని మట్టిని ఇటుక బట్టీలు, ఇతర అవసరాల కోసం విక్రయించాలని తీర్మానం చేశారు. ఒక్కో ట్రిప్పు మట్టిని రూ.1,500 నుంచి రూ.2 వేల వరకు విక్రయించాలని, రూ.10 లక్షల వరకు జమ చేసి ఖర్చులు పోనూ మిగతా డబ్బులను అభివృద్ధి పనులకు వెచ్చించాలని గ్రామస్తులంతా కలిసి ఏకగ్రీవంగా తీర్మానం చేసి మట్టిని విక్రయించారు. అదేక్రమంలో కొద్దిమేర మట్టిని విక్రయించి సొమ్ము జమ చేశారు.


మట్టిని తరలిస్తున్న టిప్పర్లు

**అభివృద్ధి పనులు చేపడతాం**

మట్టి విక్రయాల ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామాభివృద్ధి పనుల కోసం ఖర్చు చేయాలని నిర్ణయించాం. గ్రామంలో పాఠశాల అభివృద్ధి, డ్రైనేజీల నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణం తదితర పనులు చేపడుతున్నాం. ఎవరి స్వార్థం కోసం చెరువు మట్టిని విక్రయించడం లేదు. గ్రామ అవసరాల కోసం, అభివృద్ధి కోసం మట్టి విక్రయించి వచ్చే ఆదాయం నుంచే ఖర్చు చేయాలని గ్రామస్తులంతా కలిసి తీర్మానం చేశాం.

– కరుణాకర్, సర్పంచ్


విద్యార్థులకు బ్లాక్ బెల్టులు ప్రదానం చేస్తున్న మంత్రి మల్లారెడ్డి

## క్రీడలకు అధిక ప్రాధాన్యం

**జవహర్‌నగర్:** రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. రణ్‌వీర్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ప్రావీణ్యం సాధించిన వారికి శుక్రవారం మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బ్లాక్ బెల్టులు, ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలతోనే చిన్నారుల భవిష్యత్ ఆధారపడి ఉందన్నారు. విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించి పేరు సంపాదించాలని ఆయన కోరారు. అనంతరం రణ్‌వీర్ తైక్వాండో విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కారింగుల నిహారికగౌడ్, బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు రమేష్‌చారి, బూడిద వెంకటేష్, రణ్‌వీర్ తైక్వాండో అకాడమీ మాస్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత డబ్బులతో వేతనాలు


వేతనాలు అందజేస్తున్న సర్పంచ్ కావేరిమశ్చేందర్‌రెడ్డి దంపతులు

**ఘట్‌కేసర్:** అవుషాపూర్ జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు బోధించడానికి సరిపోనూ ఉపాధ్యాయులు లేరన్న హెచ్‌ఎం విన్నపం మేరకు సర్పంచ్ కావేరిమశ్చేందర్‌రెడ్డి దంపతులు ముగ్గురు ప్రైవేటు ఉపాధ్యాయులను నియమించారు. ప్రైవేటు ఉపాధ్యాయులు మహేశ్వరికి 3 నెలల వేతనం రూ.15 వేలు, దివ్యకు 4 నెలల వేతనం, అరుణకు 6 నెలల వేతనం రూ.48 వేలు తమ సొంత డబ్బులను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో మశ్చేందర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సాయిలు, జగదీశ్, హెచ్‌ఎం రవి, ఉపాధ్యాయురాలు శైలజ ఉన్నారు.

## క్లుప్తంగా...

### నేటి కీసర బహిరంగ సభను విజయవంతం చేయండి

**జవహర్‌నగర్:** నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్స్, ఇంటి స్థలాలు ఉన్న పేద వారికి నిర్మించుకోవడానికి రూ.6 లక్షల ప్రభుత్వ ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, బీకేఎంయూ ఆధ్వర్యంలో శనివారం కీసరలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం(బీకేఎంయూ) మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి టి.శంకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. బహిరంగ సభకు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలమల్లేష్, జాతీయ కార్యవర్గ సభ్యులు వెంకటరాములు, రాష్ట్ర అధ్యక్షులు కాంతయ్య, రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతాన్నారు.

### ప్రధాని పర్యటనకు తరలి రావాలి

**కీసర:** ప్రధాన మంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు బీజేపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన కీసరలో మాట్లాడుతూ సుమారు రూ.11 వేల కోట్లతో తెలంగాణలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ నగరానికి వస్తున్నారన్నారు. ఉదయం 11 గంటలకు సికింద్రాబాద్‌లోని పేరేడ్ గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభకు పెద్ద ఎత్తున బీజేపీ శ్రేణులు తరలిరావాలని ఆయన కోరారు.

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి

**కీసర:** ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం గోధుమకుంట గ్రామానికి చెందిన పోట్ట మహిపాల్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.20 వేల చెక్కును అందజేశారు. సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ సోమని ఆంజనేయులు, బీఆర్ఎస్‌నేత చీర సురేష్ తదితరులు ఉన్నారు.

**జవహర్‌నగర్:** జవహర్‌నగర్ కార్పొరేషన్ బీజేఆర్‌నగర్‌కు చెందిన ధనుష్‌కు సీఎం రిలీఫ్ నుంచి మంజూరైన రూ.35 వేల చెక్కును శుక్రవారం మంత్రి చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి మెట్టు ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

### పౌష్టికాహారం పంపిణీ


ఆహారం అందజేస్తున్న క్లబ్ సభ్యులు, నాయకులు

**మేడ్చల్‌రూరల్:** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో లయన్స్ క్లబ్ యుగ ఆధ్వర్యంలో శుక్రవారం పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. మున్సిపల్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 400 మంది పేద ప్రజలకు ఆహారాన్ని అందజేశారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు తులసి, బీజేపీ మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, కౌన్సిలర్ సరస్వతి, నాయకులు రవీందర్‌గౌడ్, మలిగె అశోక్, నవనీత తదితరులు పాల్గొన్నారు.

### వేసవి శిక్షణ శిబిరం షురూ..

**అల్వాల్:** ఫ్యూచర్ క్రికెట్ చాంప్స్ అకాడమీ ఆధ్వర్యంలో వేసవి క్రికెట్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించినట్లు కోచ్‌లు ఫయిక్, తాహెర్ శుక్రవారం తెలిపారు. కృపా కాంప్లెక్స్ వెనుక భాగంలో ఉన్న సెయింట్ థామస్ చర్చి మైదానం (బ్యాడ్మింటన్ గ్రౌండ్ పక్కన)లో ఈ శిబిరం కొనసాగుతోందని వారు తెలిపారు. ఆసకి ఉన్న విద్యార్థులు, యువకులు శిబిరంలో పాల్గొనవచ్చని, పూర్తి వివరాలకు ఫోన్: 92465 41044, 98858 08527.

### 23న కీసరలో ఆత్మీయ సమ్మేళనం

**కాప్రా:** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా రెడ్డి ఐక్యకార్యాచరణ కమిటీ ఆత్మీయ సమావేశానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ఏఎస్‌రావునగర్‌లో ఐకేసీ సభ్యులు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 23న కీసరలోని కేబీఆర్ కన్వెన్షన్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశానికి రెడ్డి బంధువులు హాజరై విజయవంతం చేయాలని అన్నారు. హరినాథ్‌రెడ్డి, మధుకర్ రెడ్డి, రాఘవరెడ్డి, మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, రాజిరెడ్డి ఉన్నారు.

## నిధులు మంజూరు చేయాలని వినతి


ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో మేడ్చల్ నాయకులు

**మేడ్చల్:** ప్రభుత్వం నుంచి మేడ్చల్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయించాలని కోరుతూ జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్‌ను నాయకులు కలిశారు. ఆయన నివాసంలో కలిసి సమస్యలను విన్నవించి నిధులు విడుదల చేయించాలని కోరడంతో మంత్రి కేటీఆర్ దృష్టికి సమస్యలను తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు నర్సింహరెడ్డి, శేఖర్‌గౌడ్, రామస్వామి, రవీందర్, నవీన్ రెడ్డి, మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, మాజీ చైర్మన్ సత్యనారయణ, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## సామాజిక న్యాయ వారోత్సవాలు


శంకరయ్య ఇంట్లో భోజనం చేస్తున్న విక్రాంత్‌రెడ్డి, సురేంద్ర తదితరులు

**ఘట్‌కేసర్:** బీజేవైఎం ఆధ్వర్యంలో సామాజిక న్యాయం వారోత్సవాల్లో భాగంగా పట్టణంలో శుక్రవారం సహపంక్తి భోజనాలు, స్వచ్ఛత కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని బాలాజీనగర్ రోడ్డును శుభ్రం చేశారు. అదే కాలనీలోని మామిండ్ల శంకరయ్య ఇంట్లో సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో బీజేవైఎం మున్సిపల్ అధ్యక్షుడు విక్రాంత్‌రెడ్డి, కార్యదర్శులు సురేంద్ర, సుధాకర్, అనిల్, హరీశ్, చంద్రకాంత్, సాయికుమార్ పాల్గొన్నారు.

## బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే..

**కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్**


ఓల్డ్ నేరేడ్‌మెట్‌లో పాదయాత్ర చేసిన నందికంటి శ్రీధర్

**మల్కాజిగిరి:** బీజేపీ, బీఆర్ఎస్ ప్రజలను మోసం చేయడంలో రెండూ ఒక్కటేనని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా శుక్రవారం ఓల్డ్ నేరేడ్‌మెట్ రామమందిరం నుంచి పాదయాత్ర నిర్వహించారు. నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రంలో ఉన్న రెండు ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తూ పాలన కొనసాగిస్తున్నాయని అన్నారు. పైకి వ్యతిరేక పార్టీలుగా ఉన్నప్పటికీ అంతర్గతంగా ఒక్కటేనన్నారు. టెన్త్ పరీక్షా పేపర్ల లీకేజీలో రెండు పార్టీలు నాటకాలు ఆడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయన్నారు. పాదయాత్రలో శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్ యాదవ్, సానాది శంకర్, గుత్తి రాంచందర్, జీవన్‌రెడ్డి, రాములు, ఉమేష్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పాలనను కోరుతున్న ప్రజలు**


సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి

**కాప్రా:** దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారానికి చేరువలో ఉందని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం బి–బ్లాక్ అధ్యక్షుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ పాలననే కోరుకుంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును క్షేత్రస్థాయిలో మరోసారి పార్టీ శ్రేణులు గుర్తు చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాల వైఫల్యాలను ఎడ్డగట్టే విధంగా కాంగ్రెస్ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లాలన్నారు.

## పిల్లల భవిష్యత్ కోసం భూములు ఇస్తున్నాం


మాట్లాడుతున్న చిన్నింగల్ల కుమార్

**బోడుప్పల్:** మా పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని పెద్ద కంచె భూములను ల్యాండ్ పూలింగ్ కింద ప్రభుత్వానికి ఇచ్చేందుకు ముందుకు వచ్చినట్లు బోడుప్పల్ అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు చిన్నింగల్ల కుమార్, కార్పొరేటర్ చీరాల నర్సింహ అన్నారు. బోడుప్పల్ అంబేడ్కర్ భవనంలో శుక్రవారం వారు మాట్లాడుతూ కొంత మంది దళిత నేతలు మా భూములను ప్రభుత్వం బలవంతంగా బెదిరించి గుంజుకుంటున్నారని ఆరోపణలు చేస్తున్నారని, వాటిలో వాస్తవం లేదన్నారు. మొత్తం 61 కుటుంబాలు ఉండగా వారిలో 46 కుటుంబాలు తమ భూములను ల్యాండ్ పూలింగ్‌కు ఇచ్చేందుకు ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. గతంలో టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో కూడా మా భూములు ఇచ్చేందుకు ప్రయత్నం చేశాం. కానీ ఫలితం లేకపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రి మల్లారెడ్డి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి మా భూములకు న్యాయం చేస్తున్నారన్నారు. 40 సంవత్సరాల నుంచి మాకు భూములు ఉన్నా ఏ పంటలు పండించలేక పోతున్నామని, మా కుటుంబాలు కఠిక పేదరికాన్ని అనుభవిస్తూ చాలామంది మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందిగా పని చేస్తున్నారన్నారు. మిగిలిన దళిత రైతులు కూడా మాతో కలిసి వస్తారని ఆశిస్తున్నాం అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, అంబేడ్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి చీరాల జంగయ్య, సలహాదారులు రాపోలు శంకరయ్య, కామగల్ల నర్సింహ, రాపోలు నారాయణ, ఉపాధ్యక్షుడు చంటి శ్రీను, ప్రతినిధులు రాపోలు రామస్వామి, మైసగల్ల మల్లేష్, కుమార్ పాల్గొన్నారు.

## వినాయక్‌నగర్‌లో ఇంటింటికీ బీజేపీ

**మౌలాలి:** వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలో శుక్రవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ విడుదలైన సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మీ హాజరై కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి జిల్లెల రవియాదవ్, నాయకులు మంగేష్, ఆనంద్, గోపాలకృష్ణ, మణిరత్నం, సర్వేష్ యాదవ్, సంతోష్, రాము ముదిరాజ్, బజరంగ్, అంజలియాదవ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రైం కార్నర్..

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**అల్వాల్:** రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. పోలీస్ స్టేషన్ పరిధిలోని కానాజీగూడ డైరీఫామ్ వద్ద ప్రమాదం జరిగింది. రోడ్డు దాటుతున్న వ్యక్తిని గుర్తుతెలియని లారీ ఢీకొట్టడంతో సదరు వ్యక్తి తలకు తీవ్ర గాయాలై అక్కడిక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కానాజీగూడ అంబేద్కర్‌నగర్‌లో నివాసముండే ఫ్రాన్సిస్(25)గా మృతి చెందిన వ్యక్తిని గుర్తుంచారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన వాహనంతో పాటుగా డ్రైవర్ పరారయ్యాడు. స్థానిక సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా వాహనాన్ని గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

### గుర్తు తెలియని మహిళ మృతి

**మేడిపల్లి:** మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి చెంగిచర్ల గ్రామంలో గుర్తుతెలియని మహిళ మృతి చెందింది. వివరాలు.. చెంగిచెర్ల గ్రామంలో 10 ఏళ్ల నుంచి లక్ష్మి(50) నివాసం ఉంటూ వైన్స్ షాపుల్లో పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండేది. మద్యానికి బానిసైంది. గురువారం హనుమాన్‌నగర్ రోడ్డు పక్కన చనిపోయి ఉండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని గాంధీ మార్చురీలో భద్రపర్చారు. వివరాలు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ సందీప్ కుమార్ తెలిపారు.

### గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**కుషాయిగూడ:** గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం శుక్రవారం కుషాయిగూడ పీఎస్ పరిధిలో లభ్యమైంది. పోలీసుల వివరాల ప్రకారం.. చర్లపల్లి పరిధిలోని ఐఓసీఎల్ ఎక్స్‌రోడ్ సమీపంలో ఓ వృద్ధుడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. వృద్ధుడు సమీప ప్రాంతంలో యాచకుడని, అదే ప్రాంతంలో పడుకోవడం, తినడం చేస్తుండేవాడని, అనారోగ్య కారణాలతోనే వృద్ధుడు మృతి చెంది ఉంటాడని స్థానికులు తెలిపారు. మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు.

## అభివృద్ధి పనులకు ప్రాధాన్యం


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మేయర్ కావ్య

మేయర్ మేకల కావ్య

**జవహర్‌నగర్:** జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ శాంతినగర్‌లో రూ.10 లక్షల సొంత నిధులతో మేయర్ మేకల కావ్య సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మంత్రి మల్లారెడ్డి సహకారంతో జవహర్‌నగర్ ఎంతో అభివృద్ధి చెందుతోందన్నారు. అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. జవహర్‌నగర్‌లోని ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు భార్గవ్‌రామ్, డివిజన్ అధ్యక్షుడు నాగభూషణం, నాయకులు మతిన్, స్వప్న, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ కళాశాలలో అలరించిన మ్యూజికల్ కాన్సెర్ట్


యువత, విద్యార్థులు



సీఎంఆర్ గ్రూప్స్ కళాశాలలో పాటలతో ఉర్రూతలూగిస్తున్న సింగర్ విశాల్, సింగర్ కిశోర్

**మేడ్చల్‌రూరల్:** సీఎంఆర్ గ్రూప్స్ కళాశాలల వార్షికోత్సవాల సందర్భంగా శుక్రవారం రాత్రి సీఎంఆర్ విద్యాసంస్థల గ్రౌండ్‌లో ఫలూజా పేరుతో నిర్వహించిన మ్యూజికల్ కాన్సెర్ట్ యువతను అలరించింది. బాలీవుడ్ సింగర్స్ విశాల్-శేఖర్ మ్యూజికల్ షోలో తమ పాటలతో ఆకట్టుకున్నారు. వేల సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు, వివిధ ప్రాంతాలకు చెందిన యువత బాలీవుడ్ పాటలకు స్టెప్పులు వేశారు. గాయకులను అనుసరిస్తూ పాటలు పడుతూ చిందులు వేసి ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో సీఎంఆర్ గ్రూప్స్ కార్యదర్శి గోపాల్‌రెడ్డి, టీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి, భద్రారెడ్డి, భూపాల్‌రెడ్డి, శ్రీశైలం రెడ్డి, ప్రీతిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలను చాటిచెబుదాం..

**కాప్రా:** దేశ సంస్కృతిలో మతాలు, పండగలు, ఆచారాలు మన సంస్కృతి సంప్రదాయాలను చాటిచెబుతాయని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా చర్లపల్లి భరత్‌నగర్‌లోని మస్జిద్-ఈ-అబు-బాఖర్ మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆమె పాల్గొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొంతు శ్రీదేవి మాట్లాడుతూ.. ఇఫ్తార్ విందులు హిందూ, ముస్లింల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని, పండగలను అన్ని వర్గాలు ఐక్యతతో నిర్వహించుకోవాలని సూచించారు. ముస్లిం నేతలు నయీం, కలీం, అలీమ్, హుస్సేన్, అబిద్ హుస్సేన్, వసీమ్ మునిబ్ యాషిద్, రషీద్ అన్వర్, డివిజన్ నాయకులు బాల్‌రెడ్డి, విద్యాసాగర్, శ్రీకాంత్ యాదవ్, ధనుంజయ్‌గౌడ్, సురేష్, భానుచందర్, కోఠిరెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు.

**ఉప్పల్‌లో ఇఫ్తార్ విందు**

**ఉప్పల్:** ఉప్పల్ మెట్రో కుతుబ్‌షాహీ మసీదులో మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు రంజాన్ ఉపవాస దీక్షలు ఉంటారని పవిత్ర మాసంగా భావిస్తామన్నారు. కార్యక్రమంలో ఖలీల్, టీపీసీసీ సభ్యులు, వినోద్, అబ్దుల్ సమ్మద్, సందీప్, చందు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు

గుడ్ ఫ్రైడే సందర్భంగా అన్ని చర్చిల్లో క్రిస్టియన్లు శుక్రవారం పెద్దఎత్తున ప్రార్థనలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లోని చర్చిల్లో పాస్టర్లు ఏసుక్రీస్తు సందేశాన్ని వినిపించారు.


జవహర్‌నగర్ అరుంధతినగర్‌లో గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు


మేడ్చల్‌లో శిలువ ఊరేగింపు


అన్నోజిగూడలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు